ఆదిలాబాద్-మంచిర్యాల
నేటి దినపత్రిక
సూర్య
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
సోమవారం, 20 నవంబర్ 2023 8 పేజీలు

# అపరిశుభ్రతకు అలవాలంగా

## మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రి





**...ఆసుపత్రి పక్కనే పేరుకొని ఉన్న చెత్తా**
**...అస్తవ్యస్తంగా ఆసుపత్రి పరిసరాలు**
**... దుర్వాసనతో వార్డులు**
**...గోడలపై గుట్కా గుర్తులు**

**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్19,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో కోట్లాడి రూపాయలు వెచ్చించి నిర్మించిన మాతా శిశు సంసరక్షణ కేంద్రం అపరిశుభ్రతకు అలవాలంగా మారింది.మంచిర్యాల జిల్లా నుండే కాకుండా పక్కన ఉన్న ఆసిఫాబాద్ కుమ్రంభీం జిల్లా నుండి కూడా గర్భిని మహిళలు ప్రసవాల కోసం మంచిర్యాలలోని మాతా శిశు ఆసుపత్రినే ఆశ్రయిస్తున్నారు.ఆర్థికంగా లేని ప్రజల కోసం కోట్లాది ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించి సేవలను అందుబాటులోకి తెచ్చిన అవి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో లేకుండా పోతున్నాయి.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన వారు నిర్లక్ష్యంగా వృధా పదార్థాలను ఆసుపత్రికి ఆనుకొని పారవేయడంతో దుర్వాసన మరింత ఎక్కువగా వస్తుందని రోగులు పేర్కొంటున్నారు.ప్రసవాల కోసం వచ్చే వారు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకొనే స్థోమత లేకనే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలతో ఆనారోగ్యాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని అందోళన చెందుతున్నారు.

**గోడలపై గుట్కా మరకలు..**

మాతా శిశు ఆసుపత్రి గోడలపై ఎక్కడ పడితే అక్కడ గుట్కా మరకలు దర్శనం ఇస్తున్నాయి.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో అధికారులు,పారిశుద్యపు సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు గోడల మీద ఉన్న మరకలు సాక్ష్యంగా దర్శనం ఇస్తున్నాయి.అంతే కాకుండా ఆసుపత్రి లోపల సైత పూర్తి స్థాయిలో పరిశుభ్రత పాటించకపోవడం వలన అవరణలో దుర్వాసన వస్తుందని రోగులు,వారి బంధువులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.లేని యెడల మరో కొత్త రోగాలను కొని తెచ్చుకుంటామని ప్రజలు ఆందోళణ చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు మొద్దు నిదురను వదిలి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి రోగుల,వారి బంధవులు పేర్కొంటున్నారు.

# కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

## ... ప్రియాంక గాంధీ



2 లో

# ఆలయాలను అద్భుతంగా నిర్మించాం-మంత్రి అల్లోల

**నిర్మల్ (నవంబర్ 19) సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని ఆలయాలను అద్భుతంగా నిర్మించామని అన్నారు. పూసవర్ల గల్లీలో రాధాకృష్ణ మందిరానికి రూ.50 లక్షలు పెట్టి నిర్మిస్తున్నామని తెలిపారు. మూడోసారి తనను గెలిపించాలని గెలిపించాలని కోరారు.

# సింగరేణి సంస్థను నిట్టనిలువునా ముంచిన ఘనుడు కెసిఆర్

- -60 ఎండ్ల పాలనలో పేదలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు
- -కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం
- -సింగరేణి సంస్థను ఆర్థికంగా దివాళా తీయిస్తున్న కేసిఆర్
- -బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఘనత బీజేపీ పార్టీదే
- -ఎమ్మెల్యే,బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ 3లో



# కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

## ... ప్రియాంక గాంధీ

**ఖానాపూర్ నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

కెసిఆర్ పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడినారు. రాష్ట్రం కోసం ప్రజలు పోరాటం చేస్తే, తెలంగాణ ప్రజల బాధను, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను తెలుసుకొని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రంను ఏర్పాటు చేయించిందని అన్నారు. కానీ ఈరోజు తెలంగాణలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించాలి అన్నారు. తెలంగాణ అభివృద్ధి కల నెరవేరలేదని, పోడు భూములకు పట్టాలు రాలేదని, నిరుద్యోగ యువతకు ప్రభుత్వ కొలువులు రాలేదని, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని, నిరుద్యోగ భృతి హామీని అమలు చేయలేదని అన్నారు. టీఎస్పీఎస్సీ లీకేజీలతో నిరుద్యోగులు చాలా నష్టపోయారని అన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. రైతులు చాలా కష్టాల్లో ఉన్నారని వారికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని, రైతు భరోసా పథకం కింద 15 వేల రూపాయలు ఇస్తామని అన్నారు. మహిళల కొరకు మహాలక్ష్మి పథకం తీసుకువస్తామని, ఇండ్లులేని వారికి ఇండ్లు కట్టిస్తామని, ఖాళీ స్థలం ఉన్నవారికి ఇల్లు



కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని, 500లకే సిలిండర్ ఇస్తామని, ఆరోగ్యశ్రీ అమలు చేస్తామని, పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని అన్నారు. కాలేశ్వరం, మిషన్ భగీరథ లాంటి పెద్ద పెద్ద పథకాలలో కుంభకోణం జరిగిందన్నారు. టిఆర్ఎస్ పాలన ఇసుక మాఫియా, భూమాపియా, వైన్ మాఫియా గా సాగిందన్నారు. బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒకటేనని వాటికి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ కు ఓటేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన, చనిపోయిన వారి కుటుంబాలలో కనీసం ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అశోక్ చౌహన్, మాణిక్ రావు ఠాక్రే, ఎమ్మెల్యే అభ్యర్థులు వెడ్మ బొజ్జు, శ్రీహరి రావు, ఖానాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, నాయకులు అలెగ్జాండర్, సత్యం, జహీర్, సతీష్ రెడ్డి, సలీం ఖాన్, రామ్ కిషన్ నాయక్, షబ్బీర్ పాష, యూసుఫ్ ఖాన్, నిమ్మల రమేష్, కడార్ల గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## శేషుపల్లి గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూరు నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న కాంగ్రెస్ కార్యకర్తల భారీ చేరికలు. క్యాతనపల్లి మున్సిపాలిటీ, శేషుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరడం జరిగింది. వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ప్రచారానికి బ్రహ్మ రథం పట్టిన శేషుపల్లి గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ స్థానికులతో మాట్లాడుతూ.. నిస్వార్థంగా సేవ చేస్తున్న తమని ఆదరించాలని బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలకు స్థానిక యువకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సూట్ కేసు రాజకీయాలకు నియోజకవర్గంలో తావు లేదని స్పష్టం చేశారు. పనిచేసే ప్రభుత్వానికి నాయకునికి అండగా నిలబడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మన ఇంటి పార్టీ మన కుటుంబ పార్టీ. బీఆర్ఎస్ కు వేసే ప్రతి ఓటు మన కుటుంబానికి వేసినట్టే. మీ ఇంటి బిడ్డగా ఆదరించండి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, అందుగుల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి పట్టణంలో గడ్డం వినోద్‌కు బ్రహ్మారథం పడుతున్న ప్రజలు.

**బెల్లంపల్లి నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

5,6,7,8 వార్డుల ప్రచారంలో భారీ సంఖ్యలో హాజరైన ఆయా వార్డుల ప్రజలు.బెల్లంపల్లి పట్టణంలో ఏ వార్డ్ కి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వెంకటస్వామి కి ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.ప్రతి వార్డులో వందల సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు మహిళలు యువతులు మంగళహారతులతో వెంకటస్వామికి స్వాగతం పలకడం జరుగుతుంది. పట్టణంలోని 5,6,7,8 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ వెంకటస్వామి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే, తెలంగాణ సెంటిమెంట్ పేరుతో గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని కమిషన్ల పేరుతో దోచుకు తింటున్నారని విమర్శించారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు రెండుసార్లు అవకాశం ఇస్తే నియోజకవర్గంలో ఏ ఒక్క పేద వ్యక్తి, న్యాయం జరిగాక ఇబ్బందులు పడుతున్నారని తమ తమ కుటుంబాలకి లబ్ది లబ్ధి కలిగిన. కార్యకర్తలకు తమ కండువా కప్పుకున్న వారికి. నాయకులకు తప్ప ప్రజలకు ఎలాంటి మేలు చేయలేకపోయారని వారు అన్నారు నన్ను ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి బెల్లంపల్లి రూపురేఖలని మార్చేస్తాను చేస్తాను, డబ్బుపై తమకు వ్యామోహం లేదని ప్రజాసేవయే తమ లక్ష్యమని వారు అన్నారు ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని ఎవరి వల్ల లాభం చేకూరుస్తదో అర్థం చేసుకోవాలని వారు అన్నారు.



## ఝాన్సీరాణి లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

బ్రిటిష్ కు వ్యతిరేకంగా సాహసోపేత తిరుగుబాటు చేసి పోరాడిన పోరాట యోధురాలు ఝాన్సీరాణి లక్ష్మీబాయి జయంతి వేడుకలను మాజీ సైనికుడు రాజేష్ పీహ్వాల్, రాణి పిహ్వాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ పిహ్వాల్ మాట్లాడుతూ రాణి లక్ష్మీబాయి 1828 నవంబర్ 19 న వారణాసి నగరంలో జన్మించారని, 1857 నాటి భారత తిరుగుబాటులో పాల్గొన్న ప్రముఖ నాయకులలో ఝాన్సీరాణి లక్ష్మీ బాయి ఒకరని తెలిపారు. ఝాన్సీరాణి లక్ష్మీ బాయి బ్రిటిషర్లతో చాలా ధైర్యంగా పోరాడిన వీర వనిత అని ఆమె ధైర్య సాహసాలను కొనియాడారు. 1858 జూన్ 18 న బ్రిటిష్ వారిపై తిరుగుబాటు యుద్ధంలో మగవాడి వేషం వేసుకుని భీకర యుద్ధం చేసి ఆమె మరణించారని తెలిపారు.

## మద్యం బాటిళ్లను పట్టుకున్న బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు

**బెల్లంపల్లి నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**



పాత బస్టాండ్ ఏరియా నందు ఆదివారం వాహనాలు తనిఖీ చేయుచుండగా నల్లందుల రాకేష్, రూ 4800/- విలువ గల మద్యంను సంచిలో పెట్టుకుని తన ఇంటికి తీసుకువెళ్తుండగా పట్టుకొని విచారించగా, తాను గత కొన్ని నెలలుగా తన ఇంటి నందు బెల్ట్ షాప్ నడుపుతూ మద్యం అమ్ముచున్నట్లు తెలిపాడని పోలీసులు పేర్కొన్నారు.పంచనామా నిర్వహించిన అనంతరం అట్టి వ్యక్తిని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతనిపై కేసు నమోదు చేయనైనది.

### బెల్ట్ షాప్ నిర్వాహకులకు హెచ్చరిక

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బెల్ట్ షాప్ నిర్వాహకులు అక్రమంగా మద్యం సరఫరా చేయడం గాని లేదా లైసెన్స్ లేకుండా అక్రమంగా మద్యం అమ్మడం గాని చేసిన యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడమే గాక పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ . బన్సిలాల్ తెలిపారు.

## అభివృద్ధి చేసే నాయకున్ని గెలిపించాలి

**నిర్మల్ (నవంబర్ 19)లిసూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామానికి చెందిన నూతన యువ ఓటర్లు బీఆర్ఎస్ నాయకులు అల్లోల గౌతమ్ రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుల బైక్ ర్యాలీ

**మందమర్రి టౌన్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా మందమర్రి పట్టణంలోని 4వ వార్డులో ప్రాణహితకాలని శిర్కే ప్రాంత యువ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అప్పుడెట్లుండె తెలంగాణ, ఇప్పుడెట్లయ్యింది తెలంగాణ అంటూ శిర్కే యువత ఆదివారం వాడ వాడల్లో తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో చెల్లని రసిదుతో సమానమని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, మేనిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ, సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా, సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి బాల్క సుమన్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాస్, బెజ్జాల సది, కిరణ్ కుమార్, రవి, సంతు, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బెల్లంపల్లి నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్.**

బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక మహమ్మద్ ఖాసిం బస్తి హనుమాన్ మందిరం మార్వా భవన్ లో మార్వాడి యువ మంచు సభ్యులు ఏర్పాటు చేసిన దీపావళి లక్ష్మీ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వెంట మునిసిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ కౌన్సిలర్ రాజలింగు మార్వాడి యువ మంచు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆయన మాట్లాడుతూ గడ్డం వినోద్ కు ఓటు వేస్తే కర్ణాటకలో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు మన బెల్లంపల్లి ప్రజలు కూడా అనుభవించాల్సిన పరిస్థితి వస్తుందని కాంగ్రెస్ అధికారంలో రాకుండా చూసే బాధ్యత ప్రజలదేనన్నారు. నేను మీ వాడిని స్థానికున్ని అందరికీ మేలు మేలు చేసేవాడిని నన్ను గెలిపిస్తారో ఓడిస్తారో ప్రజల చేతుల్లోనే ఉందని వారు అన్నారు

# సింగరేణి సంస్థను నిట్టనిలువునా ముంచిన ఘనుడు కెసిఆర్

**-60 ఎండ్ల పాలనలో పేదలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు**
**-కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం**
**-సింగరేణి సంస్థను దివాళాతీయుస్తున్న కేసీఆర్**
**-బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఘనత బీజేపీ పార్టీదే**
**-ఎమ్మెల్యే,బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్**



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్19,సూర్య మేజర్ న్యూస్**

నస్పూర్ పట్టణంలో బీజేపీ మంచిర్యాల అసెంబ్లీ అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి చేపట్టిన భారీ బైక్ ర్యాలీకి బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఆదివారం చేపట్టిన ర్యాలీ తెలంగాణ తల్లి విగ్రహం, శిర్కే సెంటర్, రాయల్ టాకీస్, చేపల మార్కెట్, సంగ మల్లయ్య పల్లె, శ్రీరామ్ పూర్ బస్ స్టాండ్ నుండి సిసిసి కార్నర్ వద్ద ముగిసింది.సీసీసీ కార్నర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థను నిట్ట నిలువునా ముంచిన ఘనుడు కేసిఆర్ అని అన్నారు.సింగరేణిలో ఉపరితల గనుల ఏర్పాటుతో తెలంగాణ బొందల గడ్డగా మారుతుందని ఉద్యమ సమయంలో మాట్లాడిన కేసిఆర్ అధికారంలోకి రాగానే మాట మార్చాడని అన్నారు.సింగరేణిలోని ఉపరితల గనులలో మట్టి తీసే పనిని మాత్రమే కాంట్రాక్టర్లకు ఉండేదని,అలాంటిది ప్రస్తుతం బొగ్గును తీసే పనిని సైతం కాంట్రాక్టర్లకు అప్పజెప్పి కార్మికులను మోసం చేస్తున్నాడని అన్నారు.సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులు ఉండరని,అందరిని పర్మనెంట్ చేస్తానని చెప్పిన కేసిఆర్ కాంట్రాక్టీకరణకే పెద్ద పీట వేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు ఉన్న బకాయిలు చెల్లించకపోతే సింగరేణి ప్రాంతం నుండి ఒక్క ఓటు కూడా కెసిఆర్ కు పడకుండా చేస్తామని అన్నారు.60 ఎండ్ల పాలనలో పేదలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం,ఎన్నికల సమయంలో కొత్తగా పేదల సంక్షేమం అని భూటకపు మాయ మాటలతో మరొకసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు.బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఘనత బీజేపీ పార్టీ మోదీ గారిదే, కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఏ ఒక్క బీసీని ముఖ్యమంత్రి చేయని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బీసీ డిక్లరేషన్ అని డ్రామాలు ఆడుతున్నదని అన్నారు.కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ఓటు వేస్తే మరో సారి మోసపోవడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**...నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చేసింది తక్కువే**
**...అవినీతికి అడ్డగా మంచిర్యాల నియోజకవర్గం**
**...నాయకులు వస్తేనే రోడ్లు రిపేరు**
**...అవస్థలు పడుతున్న పట్టించుకున్న వారే లేరు**



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్19,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాలలో రోజు రోజుకు రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.తెలంగాణ ఉద్యమంలో పాల్గొలక పోయినప్పటికి మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు తెలంగాణ మీద అబిమానంతో కాంగ్రెస్ నుండి పార్టీ మారిన నడిపెల్లి దివాకర్ రావును నియోజకవర్గ ప్రజలు గెలిపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల నెరవేర్చడంతో విఫలం అయ్యారనే ఆరోపణలు ఎదుర్కోంటున్నారు.మరో వైపు కాంగ్రెస్ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న తరుణంలో మంచిర్యాల మున్సిపల్ కౌన్సిలర్‌గా 1981లో రాజకీయ ప్రస్థానం చేసారు.1983నుండి1992వరకు కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శిగా,ఆసిఫాబాద్ డివిజన్‌లో 1987లో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీలో అత్యధిక మెజార్టీతో సింగిల్ విండో చైర్మన్‌గా గెలుపొందారు.1989 నుండి 1999 వరకు మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసారు.అనంతరం జరిగిన ఎన్నికలలో లక్షేటిపేట నియోజకవర్గం నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

**పార్టీ మారి మరో రెండు సార్లు ఎమ్మెల్యేగా...**

2014లో కాంగ్రెస్ పార్టీ నుండి తెరాసలో చేరి ఎమ్మెల్యేగా,2018లో జరిగిన ఎన్నికలలో మరో సారి ఎమ్మెల్యేగా మంచిర్యాల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా మంచిర్యాల స్థానికుడిగా ఉన్నప్పటికి మంచిర్యాలకు పెద్దగా చేసింది ఏమిలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎన్నికల సమయంలో సైతం ఇచ్చిన హామీలను అమలు చేయలేదనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి.మరోసారి తెలంగాణలో ఎన్నికల సమరం జరుగుతున్న తరుణంలో మంచిర్యాల నియోజకవర్గంలో నాయకుల పనితీరుపై ప్రజలు తీర్పును ఇవ్వనున్నారు.అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ముందుగానే ప్రకటించి అన్ని పార్టీల అంచనాలను తలకిందులు చేసాయి.అభ్యర్థులను ప్రకటించినప్పటి నుండి ప్రచారాన్ని చేసుకుంటూ పోతున్నప్పటికి అధికార పార్టీ నాయకునికి అంతగా ఆదరణ లేదని రాజకీయ విశ్లేషకులు పేర్కోంటున్నారు.

**నియోజకవర్గంలో హస్తానికి ఆదరణ పెరుగుతుందా...?**

మంచిర్యాల నియోజకవర్గంలో హస్తానికి ఆదరణ పెరుతుందా అంటే అవుననే పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రజలు పేర్కోంటున్నారు.నాలుగు సార్లు నడిపెల్లి దివాకర్ రావును గెలిపిస్తే పట్టణంలో సైతం పరిస్థితులు మారలేదని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.మంచిర్యాలలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా తెరాస అదినేత తనయుడు కేటీఆర్ సైతం ఇటీవలే రోడ్ షోను చేపట్టారు.అయినప్పటికి ఓటర్ల ఆదరణ ఏమేరకు ఆకట్టుకున్నారనేది అనుమానమే.

**అధికారులు వస్తున్నారంటేనే రోడ్డు రిపేర్లు..**

జిల్లా కేంద్రంగా ఉన్న మంచిర్యాలలో రోడ్ల పరిస్థితి మరి అధ్వాన్నంగా తయారయ్యింది.ఎక్కడ చూసిన గుంతలయమంగా రోడ్డు దుస్థితి.ఎవరైనా నాయకులు వస్తున్నారంటే లేదా ఏదైనా ఊరేగింపులు ఉన్నాయంటే తాత్కాలికంగా రోడ్లను మరమ్మత్తులను చేసి చేతులు దులుపుకుంటున్నారు.రోడ్ల మీద తిరిగే ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికి పట్టించుకున్న నాయకలే కరువయ్యారు.





రోడ్డును తాత్కాలింగా మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

**తనయుడితోనే తంటాలా...?**

తనయుడితోనే నియోజకవర్గంలో ఇబ్బందులు కొనితెచ్చుకుంటున్నారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.ప్రజలకు చేరువకావడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడంలేదనే ఆరోపణలు ప్రజలు చేస్తున్నారు.ఏది ఏమైనప్పటికి నియోజకవర్గంలో ఓటర్ల నాడిని పసి కట్టి పని చేసుకుంటూ పోతేనే ఎన్నికలలో విజయాన్ని సొంతం చేసుకొనే అవకాశాలు ఉన్నాయి.

# కొడిమ్యాల లో షాక్ సర్క్యూట్ తో కాలి బూడిదైన సామాగ్రి

## పరిశీలించిన ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

సూర్య కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఎడ్ల శీను ఇంట్లో బల్ల కవిత అద్దెకు ఉంటూ కూరగాయలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తుంది. ఆదివారం రోజున కూడా రోజువారీ లాగే ఇంటి ముందు పనులు చేసుకుంటుండగా ఇంటిలోపల ఒక్కసారిగా పొగలు రావడంతో మంటలు చెలరేగాయి.అటుగా వెల్తున్నవారు అందరూ నీల్లతో మంటలు చల్లార్పే లోపే ఇంటిలోని వస్తువులు, డబ్బులు, నిత్యావసర సామాగ్రి మొత్తం కాలిబూడిదైంది. విషయం



తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హుటాహుటిన బయలుదేరి వచ్చి బల్ల కవితను ఓదార్చి నేనున్నానని ధైర్యాన్ని ఇచ్చారు. వారి వెంట ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సిగరావు, ఎమ్మెల్యే సతీమణి సుంకే దీవెన, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ సామల లక్ష్మణ్, బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ నసీరుద్దీన్ ,నాయకులు ఏలేటి నరసింహారెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి ,అబ్దుల్ సుకుర్, మొగిలిపాలెం రమేష్, కాయిత రాజు,నేరళ్ళ మహేష్, దీకొండ చంద్రశేఖర్, కొత్తూరి స్వామి, కోలాపురం రమేష్,ఒడ్నాల సాగర్ , రాచకొండ చందు,చెన్న నరేందర్, మహంకాళి గంగయ్య , ప్రభుదాస్,తదితరులు పాల్గొన్నారు.



## వివాహానికి ఆర్థిక చేయూత

సూర్య కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని డబ్బుతిమ్మయ్య పల్లి గ్రామంలో ని నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన ఏల్లె శ్రీనివాస్ -లక్ష్మి ల దంపతుల కుమార్తె గంగోత్రి వివాహం ఈ నెల ఇరవై మూడవ తేదీన ఉండడం గంగోత్రి తల్లి లక్ష్మి మరణించడం వారి ఆర్థిక స్థితి ని తెలుసుకొని కొడిమ్యాల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, పదిహేను వేల రెండు వందల పదహారు రూపాయల ఆర్థిక సహాయం అందించగా కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగ రావు, పది వేల రూపాయల ను పెళ్లిరోజు ఇస్తానని తెలుపడం జరిగింది. ఆర్థిక సహాయం చేసిన కృష్ణారావు కు రాజనర్సింగారావు లకు గ్రామ పద్మశాలి నాయకులు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లొ నాయకులు ఎండీ అక్బర్,ఆకునూరి మల్లయ్య, గంగయ్య, సత్తయ్య, మహిపాల్ రెడ్డి, ఏల్లె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

సూర్య -కోరుట్ల

కోరుట్ల నియోజక వర్గంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేసిన అభివృద్ధి పనులను చూసి నియోజకవర్గ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, 16వ వార్డ్ కౌన్సిలర్ బద్ది సుజాత -మురళిలు అన్నారు. ఆదివారం పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ లో బి ఆర్ ఎస్ నాయకులు, మహిళ లు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి సంజయ్ ని గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయని వారికి వివరించారు. బి ఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను ప్రజలకు వివరించారు.డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని గెలిపించినట్లయితే కోరుట్ల నియోజకవర్గం లో మరింత అభివృద్ధి జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల మల్లేష్ రెడ్డి, చొప్పరి శంకర్, పుటుకపు నర్సారెడ్డి, వరి కంటి సాగర్, బద్ది అభిమన్యు, జిన్న గంగ నరసయ్య, ఒ్రెమ్ రాజేష్, ఉయ్యాల రంజిత్ కుమార్, తో పారపు నరసయ్య, ఎర్ర విక్రం, నాయకులు , మహిళలు పాల్గొన్నారు.



## ప్రజాసేవలో సంజయ్

సూర్య, మెట్ పల్లి టౌన్

ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కల్వకుంట్ల సంజయ్ ప్రతిరోజు ప్రచారానికి బయలుదేరే ముందు తన వైద్య వృత్తితో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అనంతరం పద్మశాలిల సంఘ భవనానికి దగ్గరకు వెళ్లి పద్మశాలి ల మద్దతు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో అత్యధికంగా పద్మశాలి లు ఉన్నారని అన్నారు. మా నాన్నగారు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎంతో ప్రేమగా ఆదరించారని అలాగే మీ బిడ్డగా, మీ అందరూ మళ్లీ ఒక్కసారి అవకాశం ఇచ్చి రాబోయే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యే గా గెలిపించాలని పద్మశాలీలను కోరారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ద్యావనపల్లి రాజారాం, కొమిరెడ్డి శ్రీనివాస్, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కార్ బైక్ ఢీకొని ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు

సూర్య జగిత్యాల



జగిత్యాల రూరల్ మండలం పొలాస రహదారిపై ఆదివారం కార్ బైక్ ఢీకొని పొలాస గ్రామానికి చెందిన వాఖాస్, రేశిక్ అనే ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. జగిత్యాల లోని స్కూల్ నుండి పొలాస స్వగ్రామం వెళ్తున్న మార్గమధ్యలో కారు బైకు ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న ఇద్దరు విద్యార్థులకు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కవిత సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక

సూర్య వెల్గటూర్..



గ్రామాల అభివృద్ధి ఆకాంక్షించి వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డం తిరుపతి రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు లక్కాకుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సి కవిత ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల సతీమణి ఇంటింటికి ప్రచారం

సూర్య వెల్గటూర్...



మండల పరిధిలోని కిషన్రావుపేట గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహాలత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నరు. ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ బిజెపి నాయకులు భారీగా బిఆర్ఎస్ లో చేరికలు

సూర్య మల్యాల

గ్రామాల అభివృద్ధి ఆకాంక్షించి కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున బి ఆర్ఎస్ పార్టీలోచేరుతున్నట్లు చొప్పదండి నియోజవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు.ఆదివారం మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ పలు సంఘాల సంబంధించిన సుమారు 120 మంది పైగా బూరుగుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రవిశంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకిచేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే రవిశంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి రామ్మోహన్ రావు ,మానాల సర్పంచ్ లక్ష్మి బుచ్చయ్య ,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నలువాల సంజీవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నెల్లరాజేశ్వర్ రెడ్డి ,పూసాల వేణు ,ఏడిపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం పట్టివేత

### వ్యక్తిపై కేసు నమోదు

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ ప్రొహెషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆదివారం సమ్మయ్య అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై మద్యం సీసాలు తీసుకొని వెళ్తుండగా 45 బాటిళ్ల మద్యం సీసాలు లభ్యమయ్యాయని హుజురాబాద్ ఎక్సైజ్ సీఐ జి. దుర్గా భవాని తెలిపారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి అక్రమ మద్యం తరలిస్తే అతనిపై కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ సంతోష్, కార్తీక్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో పోలీస్ కేంద్ర బలగాలతో కవాతు

సూర్య, శంకరపట్నం

శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రధాన రహదారి అంబేద్కర్ చౌరస్తా వరకు కేశవపట్నం పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కేంద్ర బలగాలు గ్రామంలో కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ఏసీపీ జీవన్ రెడ్డి తెలియజేశారు. అతనితో పాటు హుజురాబాద్ సిఐ సంతోష్ కుమార్, స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, సిబ్బంది, బలగాలు పాల్గొన్నారు.






# ఎన్నికలపోటీలో పతి విజయం కోసం సతి ప్రచార పోరాటం!

**సూర్య జూలపల్లి**

మాజీ ఎమ్మెల్యే,టిపిసిసి ఉపాధ్యక్షులు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు విజయం కోసం ఆయన సతీమని పావని ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తూ బొట్టుపెట్టి ఓట్లు అడుగుతున్నారు. ఆదివారం పెద్దాపూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ భర్త విజయానికి తన వంతు సహకారాన్ని అందిస్తూ నిత్యం ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. భర్త విజయం సాధించేందుకు నిరంతరం కృషిచేస్తు మహిళలను,



పెద్దలను, యువకులను ఆకట్టుకుంటూ తనదైన రీతిలో ప్రచారం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భర్త విజయానికి పాటుపడాలని ఓటర్లను కోరుతూ భర్త విజయం కోసం పక్షం రోజులుగా ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. ఆమె ఏ గ్రామానికి వెళ్లిన,ఏ వాడకు వెళ్లిన పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడి పగలు,రాత్రి తేడా లేకుండా మద్దతు తెలుపుతూ ప్రచారాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా యువతను, మహిళలను ఆకట్టుకునేందుకు యువజన సంఘాల నేతలతో, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రచారాలు చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో విజయ రమణారావు విజయం కోరుతూ ప్రచారం చేస్తున్న ప్రతి ఒక్కరికి జనం నీరాజనాలు పలుకుతున్నారు. నియోజకవర్గం అంతటా ఒక్కటే మాట విజయ రమణారావు విజయం ఖాయమని తేలిపోయిందని మెజారిటీ కొరకే ప్రచారం చేస్తున్నామని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దారబోయిన నరసింహం పేర్కొన్నారు.



# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**సూర్య జూలపల్లి**

భారత తొలి మహిళా ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రవేశపెట్టిన సంస్కరణలతోటి భారత దేశ అభివృద్ధి చేయడం జరిగిందని ఇందిరాగాంధీ తీసుకున్న అనేక విప్లవాత్మక నిర్ణయాలతోటి ఈరోజు భారతదేశ మనుగడ కొనసాగుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఫకీర్ మహ్మద్ మానుమండ్ల శ్రీనివాస్,కోరెపు సంపత్,నెరవట్ల రమేష్, చింతమల్ల రాములు,వడ్లూరి చంద్రమౌళి, నెరువట్ల దుర్గయ్య,పాకకుల కొమురయ్య, కన్నం రామ్ నారాయణ,ఎండి ఖజా తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దాసరి తో ప్రాణభయం

## -సర్పంచ్ ను అడ్డుకున్న పోలీసులు

## -సర్పంచ్ వెంకటేశం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నుండి నాకు ప్రాణభయం ఉందని, నాకు ఏమి జరిగిన పూర్తి బాధ్యత ఎమ్మెల్యే దే అని సర్పంచ్ ఆడే పు వెంకటేశం సంచలన వ్యాఖ్యలు చేశారు. మండలం లోని రాఘవపూర్ గ్రామంలో ఎమ్మెల్యే దాసరి కి విసిరిన సవాల్ లో భాగంగా పెద్దపల్లి అయ్యప్ప ఆలయం కు కుటుంబ సభ్యులతో బయలుదేరటంతో ఇంటి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం బసంతనగర్ ఎస్సై వెంకటేష్ చేరుకొని ఏన్నికల కోడ్ అమల్లో ఉన్నందున లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సర్పంచి తో తెల్పడంతో ఇంటివద్ద ఆగిపోయారు. ఈ సందర్భంగా కార్యకర్తల తో పాటు మీడియా ముందు సర్పంచ్ ప్రామాణం చేశారు.



# చూసేవారు లేరని వృద్ధురాలు బలవన్మరణం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రాలోని కాసర్ల గడ్డ ప్రాంతానికి చెందిన వృద్ధురాలు బలవన్మరణానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు, ఎస్సై మధుసూదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం కాసర్ల గడ్డ ప్రాంతానికి చెందిన మారం సుగుణమ్మ 70 అనే వృద్ధురాలు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడిందని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తనను తన భర్తను ఎవరు చూసుకోవడానికి లేరని బాధపడుతుండేదని భర్త మారం వీరారెడ్డి 75 తెలిపారు. వీరికి ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉండేవారు. వీరికి పెళ్లిళ్లయి ఎవరికి వారుగా జీవిస్తుండేవారని తెలిపారు. ఇద్దరు కూతుళ్లు, కుమారుడు అనారోగ్యంతో మరణించారని, ఉన్న ఒక కూతురు గోదావరిఖనిలో ఉంటుందని మేము ఇద్దరం ముత్తారంలో వ్యవసాయం చూసుకుంటూ జీవిస్తున్నామని, మాకు ఆపద వచ్చినప్పుడు చూసుకునే వారు ఎవరూ లేరని మారం సుగుణమ్మ పదేపదే గుర్తుకు చేసుకుంటూ బాధపడుతుండేదని తెలిపారు. ఆదివారం ఉదయం దాదాపు 5 గంటల ప్రాంతంలో పనికని లేసి ఏదో పురుగుల మందు తాగి పడిపోయి ఉన్నదని గమనించిన భర్త వీరారెడ్డి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసిందని తెలిపారు. వృద్ధాప్య భారంతో మానసికంగా బాధపడుతూ పురుగుల మందు తాగిందని మాకు ఎవరి మీద ఎలాంటి అనుమానం లేదని తెలిపారు. మృతురాలి భర్త మారం వీరారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు




# ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**

వీర నారి ఝాన్సీ లక్ష్మీబాయి 194వ జయంతిని పురస్కరించుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి అమరగోని శ్రీనివాస్ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే తన రాజ్య ప్రజలందరికీ బ్రిటిష్ మూకల నుంచి కాపాడుకునే దిశగా అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రాణాలకు సైతం తెగించిన వీర వనిత లక్ష్మీబాయి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. యువతులు, మహిళలు ఝాన్సీ రాణిని ఆదర్శంగా తీసుకోవాలని, సమాజాన్ని చైతన్య పరుస్తూ దేశాభివృద్ధిలో ముందుకు సాగాలని, దేశంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, మహిళలకు 30% శాతం రిజర్వేషన్ కల్పించడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ అజయ్, జిల్లా హాస్టెల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ రిషి, నగర కార్యదర్శి అమరగోని శ్రీనివాస్, వినయ్, నవదీప్,రాజుకుమార్, సిద్దార్థ, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో సీతంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావుల రాజ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. రావుల రాజ్ కుమార్ మాట్లాడుతూ కేసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడనై మంథని ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అది పుట్ట మధు తోనే సాధ్యమని చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఉపసర్పంచ్ జక్కుల ఓదెలు, డైరెక్టర్ కూరాకుల ఓదెలు యాదవ్, యూత్ నాయకుడు నరేష్, మాజీ అధ్యక్షుడు మల్లేష్, కన్నూరి ఓదెలు, కుమారస్వామి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్త వల్ల నిండు ప్రాణం బలి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన భోగం మల్లేశ్వరి అజాగ్రత్త వల్ల ప్రాణాలు కోల్పోయింది. భోగం మల్లేశ్వరి తన భర్త శ్రీనివాస్ తో కలిసి చేనుకు పురుగుల మందు స్ప్రే చేసే పనిలో భాగంగా బిందెలో మందు కలుపుతూ పంపుకు పోసే క్రమంలో ముందు జాగ్రత్తగా చేతులకు గ్లౌజ్ కానీ మూతికి మాస్క్ గాని లేకుండా అజాగ్రత్తతో మందు పోస్తూ ఉంటే మందువాసనకు, మందు నీళ్ళ తుప్పిర్లు మీద పడటంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన భోగం మల్లేశ్వరిని భర్త గమనించి ఇతరుల సహాయంతో హుటాహుటిన కరీంనగర్ లోని దావఖనాకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు. పంట చేలకు పురుగుల మందులు పిచికారి చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ అధికారులు, డాక్టర్లు సూచిస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వాదం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో జరిగిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత కర్రీ సత్యం కూతురు కర్రీ యామిని నాగభూషణముల వివాహానికి రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్, కార్పొరేషన్ చైర్మన్ టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ లు హాజరయ్యారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు బత్తుల సమ్మయ్య, భాస్కర్ చారి తదితరులు ఉన్నారు.



# గంగుల, పురమళ్ల నయీం బ్రదర్స్

**- భూకబ్జాలు, అవినీతి చేయడమే వాళ్ల పని - మీ తరపున కొట్లాడిందెవరో అవినీతిపరులెవరో ఆలోచించండి**

**- కరీంనగర్ ప్రజలకు బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ పిలుపు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

'కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ భూకబ్జాదారులే.. వీళ్లద్దరూ నయీం బ్రదర్స్. కనబడ్డ భూములను కబ్జా చేయడమే వీళ్లపని." అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. తానేనాడు వాళ్ల మాదిరిగా భూకబ్జాలు చేయలేదని, అవినీతికి పాల్పడలేదన్నారు. ప్రజల కోసమే పోరాడిన చరిత్ర తనదని అన్నారు. గంగుల కమలాకర్ గెలిచే అవకాశం లేదని సర్వేలు తేల్చడంతో%ా% నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు మార్ఫింగ్ లు చేసి దొంగ వీడియో, ఆడియోలు సృష్టించి ప్రజలను గందరగోళంలో పడేసే పెద్ద కుట్రకు తెరదీశారని చెప్పారు. కరీంనగర్ ప్రజలంతా విజతతతో ఆలోచించి ఓటేయాలని కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కమాన్ చౌరస్తాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ గంగుల కమలాకర్ 3సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. ఎవరికైనా ఇండ్లు ఇచ్చారా? మోదీ ప్రభుత్వం తెలంగాణకు 2.4 లక్షల ఇండ్లు మంజూరు చేస్తే కేసీఆర్, గంగుల ఆ నిధులన్నీ దారి మళ్లించారే తప్ప పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు.మంత్రిగా ఉంటూ ఒక్కరికైనా కొత్త రేషన్ కార్డు ఇచ్చారా? ఒక్కరికైనా ఉద్యోగమిచ్చారా? ఒక్కరికైనా నిరుద్యోగ భ్రతి ఇచ్చారా? సమాధానం చెప్పాలి..మోదీ ప్రభుత్వం 6 నెలల్లోనే 6 లక్షల ఉద్యోగాలివ్వడంతోపాటు ఏ ఒక్క అవినీతి ఆరోపణలకు తావివ్వకుండా పరీక్షలన్నీ సజావుగా జరపడంతోపాటు నియామక పత్రాలు అందజేసిన ఘనత మోదీదే%ా%కానీ కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల ఉసురు పోసుకుంది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో నిరుద్యోగులను రోడ్డున పడేశారు. వాళ్ల తరపున నేను కొట్లాడి జైలుకు పోయిన అని అన్నారు.ఎంపీగా ఉంటూ బండి సంజయ్ కరీంనగర్ కు ఏం చేశాడని చెబుతున్న గంగులకు తెల్వదా?... 9 వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని? స్మార్ట్ సిటీ నిధులను కొట్లాడి నేను తీసుకొస్తే కొబ్బరికాయ తానే తెచ్చినట్లు ఫోజులు కొట్టిందెవరు? తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణానికి నిధులు తెచ్చిందెవరు? కరీంనగర్..వరంగల్, కరీంనగర్%ా%జగిత్యాల రోడ్డు నిర్మాణ నిధులు నేనే తీసుకొచ్చిన. జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి నిధులు నేనే తీసుకొచ్చిన%ా% అయినా తానే చేశానంటూ గంగుల చెప్పడం సిగ్గు చేటు.. దమ్ముంటే అభివృద్ధి, నిధులపై చర్చకు రావాలని గంగులకు సవాల్ చేస్తున్నానని అన్నారు. గంగుల గెలిచే అవకాశం లేదని సర్వేలు తేల్చడంతో%ా% నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు దొంగ వీడియో, ఆడియోలు సృష్టించి ప్రజలను గందరగోళంలో పడేసే పెద్ద కుట్రకు తెరదీసిందు%ా% ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని కోరారు.






# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం -కాంగ్రెస్ కు ఓటేస్తే సంక్షోభం

**- బిఆర్ ఎస్ అభివృద్ధి కి ౦- బీజేపీ విధ్వంసంకు మధ్య జరుగుతున్న ఎన్నికలు**

**-బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం -కాంగ్రెస్ కు ఓటేస్తే సంక్షోభం అని బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 55,37,38 డివిజన్ పరిధిలోని మంకమ్మ తోట రాంనగర్ విద్యానగర్ లలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ ప్రచారం నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక అభివృద్ధి అద్భుతంగా కొనసాగుతుందని...పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టాలని సమైక్యవాదులు కుట్రలు పన్నుతున్నారని... అభివృద్ధి చెందుతున్న తెలంగాణ లో ఆంధ్ర, ఢిల్లీ పార్టీ ల పెత్తనం ఏంటి అని ప్రశ్నించారు.. అభివృద్ధి ప్రదాత కెసిఆర్ గారిని ఓడ కొట్టారని కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. మన పిల్లలు భవిష్యత్తు బాగుండాలంటే..రానున్న ఎన్నికల్లో మన ఇంటి పార్టీ బిఆర్ఎస్ కు ఓటేయాలని కోరారు... కాంగ్రెస్ పార్టీ భూ కబ్జా దారులకు టికెట్లు అమ్ముకుంటుందని ధ్వజమెత్తారు.. కరీంనగర్ ఎమ్మెల్యే టికెట్ ను 32 కేసులు ఉన్న భూకబ్జాదారునికి కేటాయించిందని.. కాంగ్రెస్ కు ఓటేస్తే మీ భూములన్ని మాయం చేస్తడని అన్నారు.కరీంనగర్ ఎంపీ గా గెలిచిన బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కు ఎన్ని నిధులు తెచ్చాడో ..ఏమీ అభివృద్ధి చేసాడో అని ప్రశ్నించారు.. రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి తన చేతిలో ఘోరంగా ఓటమిపాలై... అపోలో ఆస్పత్రి లో గుండె నొప్పి నాటకంతో కరీంనగర్ ప్రజల సానుభూతి పొంది ఎంపీగా గెలిచాడని.. నాలుగున్నర సంవత్సరాలలో ఒక్కసారి కూడా కరీంనగర్ అభివృద్ధి గురించి ఆలోచించలేదని విమర్శించారు... బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిలో కొనసాగుతూ ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని చడబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడితే పదవి పీకేసారని... అవినీతి సొమ్ముతో రానున్న ఎన్నికల్లో ఒక్కో ఓటుకు 20 వేలతో పాటు ఐఫోన్ లో పంచిపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నాడని... ఆయన ఇచ్చే డబ్బులు ,ఐఫోన్లు తీసుకొని అభివృద్ధి చేస్తున్న కారు గుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్ మాట్లాడుతూలి..కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు.. తొమ్మిదేళ్ల కింద తెలంగాణ ఎలా ఉండేది ఇప్పుడెలా అభివృద్ధి చెందిందనిఅన్నారు.. సమైక్య పాలనలో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం వస్తే కరెంటు ఉండదని కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని వ్యాంగ్యాంగా మాట్లాడారని అన్నారు.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించి.. విజయవంతంగా 24 గంటల కరెంటు ఇస్తున్నామని అన్నారు.. గులాబి జెండాకు వ్యతిరేకంగా సమైక్యవాదులంతా ఒక్కటై కేసిఆర్ ను ఓడగొట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తెలంగాణను 33 జిల్లాలు చేసి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి.. 500 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని అన్నారు..తెలంగాణలో ఏడాదికి పదివేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నామని వెల్లడించారు.. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో నాలుగు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.. అభివృద్ధి చెందుతున్న తెలంగాణను కాంగ్రెస్ చేతుల్లో పెడితే కుక్కలు చింపిన విస్తారవుతుందని వెల్లడించారు..ఈ కార్యక్రమం లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి -హరిశంకర్, కార్పొరేటర్లు కచ్చు రవి,కో ఆప్షన్ సభ్యురాలు నందేల్లి రమ నాయకులు చేతి చంద్రశేఖర్, సత్తినేని శ్రీనివాస్, కర్రె అనిల్, జిపి స్వామి తదితరులు ఉన్నారు.







## ప్రజల కోసం కొట్లాడే వాళ్లను గెలిపించకుంటే సమాజానికి నష్టం

**- క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సంజయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నేనేంటో కరీంనగర్ మీ అందరికీ తెలుసు వ్యాపారులకు తెలుసు. నేను ఏ రోజు ఏ వ్యాపారస్తుడి వద్ద పైసలు వసూలు చేయలే ఏ ఒక్క ఉద్యోగిని ఇబ్బంది పెట్టలే%ా% గంగుల కమలాకర్ లెక్క ఎవరి కుటుంబాలను నాశనం చేయలేదు%ా% పిలిస్తే పలికేటోడిని. మీ బాధలు తెలిసినోడిని. పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా. మిమ్ముల్ని అన్నివిధాలా ఆదుకుంటా అని కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ లోని శనివారం మార్కెట్ సమీపంలో నిర్వహించిన క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ%ా% తనను ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తెచ్చిన నిధులను ప్రస్తావించారు. అదే విధంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ గత మూడున్నరేళ్లపాటు రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలుసహా అన్ని వర్గాల ప్రజల కోసం చేసిన పోరాటాలను గుర్తు చేశారు. తాను ప్రజల కోసం పోరాడి జైలుకు పోతే కేసీఆర్ తనకు ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులని అన్నారు%ా% మరి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు భూకబ్జాలు తప్ప ప్రజల కోసం ఏ పోరాటాలు చేశారని ప్రశ్నించారు. ప్రజల కోసం కొట్లాడే తనలాంటి వ్యక్తి ఓటేసి గెలిపించకపోతే సమాజానికి నష్టం. భవిష్యత్తులో ప్రజల తరపున కొట్లాడేందుకు ఏ పార్టీ కార్యకర్త కూడా ముందుకు రారనే విషయాన్ని గుర్తుంచుకుని పువ్వు గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేన్ నాయకులు భోగ విజయ్ సహా పలువురు నాయకులు హాజరయ్యారు.

## దేశంలో బిజెపి మతతత్వ రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీయే కారణం

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




దేశంలో బిజెపి మతతత్వ వాదాన్ని పెంచుకునేలా చేసింది కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనే అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.ఆదివారం సిరిసిల్ల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మైనారిటీ యువతీ, యువకులు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతకాని విధానాల వల్ల దేశంలో బిజెపి మతతత్వ వాదాన్ని పెంచుకున్నదని, దేశంలో అస్థిరతకు కాంగ్రెస్ పార్టీయే కారణం అయిందని వినోద్ కుమార్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం వర్గ మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించందని, దాని ప్రభావంతో దేశంలో బిజెపి మతతత్వ బీజాలు వేసిందని, కాంగ్రెస్, బిజెపి పార్టీల పాపాల కారణంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్, బిజెపి తప్పుడు విధానాల వల్ల దేశంలో, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ విధానాన్ని దెబ్బ తీసిందని, బిజెపి మతతత్వ వాదాన్ని పెంచి పోషించింది అని, తద్వారా ప్రజాస్వామ్యం చిన్నాభిన్నం అయిందని వినోద్ కుమార్ వివరించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిజెపి మాయమాటలను ప్రజలు నమ్మవద్దని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనార్టీ వర్గాల వారి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని వినోద్ కుమార్ తెలిపారు.సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా కే టీ రామారావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వినోద్ కుమార్ మైనార్టీ యువతీ, యువకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, తెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, పవర్ లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రవీణ్, పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మాయావతి పెద్దపల్లి పర్యటనను విజయవంతం చేయండి

**సభ ప్రాంగణాన్ని పరిశీలించిన బీఎస్పి రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ గారు.. మరియు బీఎస్పి పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష**

**సూర్య పెద్దపల్లి / పెద్దపల్లి టౌన్:**

ఈనెల 23న పెద్దపల్లి లో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బి.ఎస్.పి పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిని దాసరి ఉష పేర్కొన్నారు. ఈ సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఆదివారం సభ ప్రాంగణాన్ని రాష్ట్ర చీఫ్ కో - ఆర్డినేటర్ మంద ప్రభాకర్ పరిశీలించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - యువతకు ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు విఫలం

## - 20 ఏళ్లలో ఈటల చేసిందేమి లేదు -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

హుజురాబాద్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండా నేనని, రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మండల%శీ%లోని సైదాబాద్, కోరపల్లి, వెంకటేశ్వర్ల పల్లి, పాపయ్యపల్లి, విలాసాగర్ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతం సరైన టైంకి ఇవ్వడం చేతగాని ప్రభుత్వం అని ఇలాంటి ప్రభుత్వం మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం నుంచి 20 సంవత్సరం నుండి గెలుస్తూ ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా ఈటల రాజేందర్ కొనసాగినప్పటికీ హుజురాబాద్ కు చేసిందేమీ లేదని ఆయన దుయ్యబట్టారు. ఈటల రాజేందర్ హుజురాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని, గజ్వేల్ కి వెళ్లి అక్కడ బిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి ఇక్కడ బిడ్డనని అంటున్నారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను గడపగడపకు అందజేసే నిర్విరామంగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని హామీ ఇచ్చారు.



అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రతినెల 2500 రూపాయలను, వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం నియోజకవర్గంలో డిజిటల్ లైబ్రరీలు, స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు సమాయత్తం అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మద్యం దుకాణాలు పెంచి యువతను మత్తుకు బానిస చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను మభ్య పెట్టేందుకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడం మళ్ళీ వాటిని రద్దు చేయడం, కేసులతో క్యాన్సిల్ చేయడం తప్ప ఉద్యోగాలను భర్తీ చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. తెలంగాణ యువత అధైర్య పడవద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. యువకులు ఉన్నత విద్య కోసం యువ వికాసం పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి వారి విద్యాభ్యున్నతి కి పాటుపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య,సదానందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎరుకల కులస్తుల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీ కే

## - తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ తోనే ఎరుకల కులస్తులకు నిజమైన న్యాయం జరిగి ఆత్మగౌరవం దక్కిందని, ఎరుకల కులస్తుల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీ కే అని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు పేర్కొన్నారు. ఆదివారం సిటీ సెంటర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ గాని టిడిపి గాని నేటి బిజెపి గాని ఎరుకల కులస్తులను ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. స్వంత రాష్ట్ర ఏర్పాటు కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి పోరాటం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ 33 గిరిజన తెగలు ఉండగా అందులో ఆదివాసి ఎరుకల కులస్తులను గుర్తించి హైదరాబాద్ కేంద్రంగా ఎకరం భూమి, ఐదు కోట్ల నిధులు ఇచ్చి ఎరుకల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పందులపై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల జాతి ఉద్ధరణ కోసం, వారి కుటుంబాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఎరుకల ఎంపవర్ మెంట్ స్కీమ్ ఏర్పాటు చేసి 60 కోట్లు నిధులు ఇచ్చి ఎరుకల కులస్తులను ఆదుకున్న చరిత్ర సీఎం కేసీఆర్ ది అన్నారు. అంతేకాకుండా ప్రతి ఏటా ఎరుకల నాంచారమ్మ జాతరను అధికారికంగా జరిపిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంకు రుణపడి ఉంటామన్నారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు. అలాగే హైదరాబాద్ లోని కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోతాటి రామన్నకు చైర్మన్ గా అవకాశాలు కల్పించి ఎరుకలకు రాజ్యాధికారం కలిపించారన్నారు. అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి ఎరుకల కులస్తుల సంపూర్ణ మద్దతు తెలపడం జరుగుతుందన్నారు. రాజకీయంగా ఎరుకల కులస్తులను ప్రోత్సహిస్తున్న టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ఎరుకల సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని,




హుజురాబాద్ నియోజకవర్గంలోని ఎరుకల ప్రజలు టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, మొండయ్య, కుతాటి తిరుపతి, అంగడి రమేష్, రేవల్లి తిరుపతి, కుతాటి రమేష్, లోకిని రాజయ్య, దుగ్యాల పరమేష్, పల్లెకొండ సుధాకర్, లోకిని తిరుపతి, లోకిని శ్రీనివాస్, రేవెల్లి కొమరయ్య, రేవేల్లి రవి, మొండ్రాయి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక కృషి

## వార్డెన్ రవీంద్రస్వామి

**సూర్య, చందుర్తి**



వసతి గృహ విద్యార్థుల సంక్షేమ కోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని చందుర్తి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు, చందుర్తి మండల కేంద్రంలోని సంక్షేమ వసతి గృహంలో 71 మంది విద్యార్థులకు చలి తీవ్రత దృష్ట్యా ఆదివారం దుప్పట్లు, స్టడీ మెటీరియల్, స్కూల్ బ్యాగ్స్ ను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతి కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం, ఆదివారం చికెన్ బిర్యాని పెట్టడం జరుగుతుందన్నారు విద్యార్థులు సంక్షేమ వసతిగృహాన్ని సద్వినియోగం చేసుకుని మంచి అవకాశాలను పొందాలన్నారు



# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరి గంగ మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తర్రె మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఆశయాలకై ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని అన్నారు. భారతదేశ ఔన్నత్యానికి అనేక సంస్కరణలు తెచ్చిన ఇందిరా గాంధీ అన్నారు. దేశంలో గరీబీ హటావో దేశ్ బచావో నినాదంతో పేదలకు కూడు, గుడ్డ, వసతి, కల్పనకై ఆమె ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పేదల బ్రతుకులు మారాలంటే ఇందిరాగాంధీ ఆశయాలు కొనసాగాలంటే దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, గండి నారాయణ, పిడుగు లచ్చిరెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, ససుగుల గంగాధర్, మాడిశెట్టి అభిలాష్, ఇప్ప మహేష్, గంధం మనోజ్, అక్కెనపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, స్వర్గం పరంధాములు, అట్లపెల్లి మల్లేశం, ధర్నా మల్లేశం, పోగుల మహేష్, అశోక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ వెంటే దళితులు

## - మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

**సూర్య, వీణవంక**

సీఎం కేసీఆర్ వెంటే దళితులు ఉన్నారని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తెలిపారు. వీణవంక మండలం కనపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి గెలుపు కోసం మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కనపర్తి గ్రామంలో దళితవాడలో తిరుగుతూ దళితులను ఏకం చేసి వారికి అందిన ప్రభుత్వ ఫలాలను గురించి వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. దళితులందరూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ ను మరోసారి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, దళిత బంధు మండల కన్వీనర్ మొలుగూరి ప్రభాకర్, వీణవంక మండల బిఆర్ఎస్ నాయకులు తాండ్ర శంకర్, పులి ప్రకాష్, జూపాక మాజీ సర్పంచ్ ఇల్లందుల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రాం చంద్రమౌళి, మంద రాజేష్, రేణుకుంట్ల తారక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోండి

### -ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ



**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోండి అనీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ఆదివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ పక్కన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం దేశం కోసం ఇందిరా గాంధీ ప్రాణ త్యాగం చేసి 40 సంవత్సరాలు గడిచిన దేశ ప్రజల హృదయలలో చిరస్థాయిగా ఉందని అన్నారు. జల్ జంగిల్ జమీన్ ను నినాద0తో ఏడూ లక్షల ఎకరాల పొడు భూములకు పట్టాలు కాంగ్రెస ప్రభుత్వం ఇచ్చిందని ఆదివాసీలు అభివృద్ధికి ఐటీడీఏ.స్థాపించి గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని గుర్తుచేసింది. బీజేపీ బీఆర్ ఎస్ .ప్రభుత్వాలు ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆదివాసుల సంక్షేమం కొరకు ఐటిడిఏ ఏర్పాటుచేసిన ఘనత కాంగ్రెస్ దేనిని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ హయాంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చామని ప్రస్తుత పాలకులు పేదల నుంచి ఉన్న స్థలాలు గుంజుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని ప్రజల కోరిక మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందని కానీ బీఆర్ఎస్ పాలనలో ప్రజల ఆశయాలు నెరవేరే లేదని పేర్కొన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఎంఐఎం పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీ కీ నష్టం జరిగే విధంగా ఎన్నికల్లో కుట్రలు పన్నుతున్నారని ప్రజలు గమనించాలని తెలిపారు. తెలంగాణలో నరేంద్ర మోడీ పర్యటనలో కాలేశ్వరం కుంభకోణంపై , బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రతి పైసా ప్రజల దే ఉంటుందని ప్రభుత్వాన్ని ఉండదని ప్రజల పైసలు బిజెపి , బీఆర్ఎస్ దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలు వస్తే మూడు పార్టీలు ఏకమై దేశంలో మత చిచ్చులు పెడుతూ ప్రజలకు మభ్యపెడుతూ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏం నెరవేర్చారని ప్రశ్నించారు. మహిళలకు నిరుద్యోగులకు విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షల్లో పేపర్ లీక్ కావడంతో అభ్యర్థులు భవిష్యత్తు ప్రశ్నకార్థంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు



గ్యారెంటీలు ఆమె ప్రజలకు వివరించారు .ఈనెల 30 తేదీన చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ అభ్యర్థి అజ్మీర శ్యాం నాయక్, సిర్పూర్ టి అభ్యర్థి రావి శ్రీనివాస్ కి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్, డిసిసి జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు , కాంగ్రెస్ ఆసిఫాబాద్ , సిర్పూర్ టి నియోజకవర్గ అభ్యర్థులు అజ్మీర శ్యాం నాయక్ , రావి శ్రీనివాస్ , ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ , రాజుర ఎమ్మెల్యే సుభాష్ రావు ధుటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిత్ చౌదరి , నరేష్ జాదవ్ , గణేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించిన జనసేన పార్టీ-బిజెపికి మద్దతు



**బెల్లంపల్లి నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్,**

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మద్దతు తెలిపారు, దీనిలో భాగంగా తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని బిజెపి పార్టీ అభ్యర్థి అము రాజుల శ్రీదేవికి మద్దతు తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సైదల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో టోల్గేట్ వద్ద నుండి బిజెపి కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు తదనంతరం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ పూర్తి మద్దతు బిజెపి పార్టీకి తెలుపుతున్నామని కావున బెల్లంపల్లి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అమురాజుల శ్రీదేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సైదల శ్రీనివాస్, నియోజవర్గం నాయకులు సలిగంటి శ్రీనివాస్,నాయకులు చిగురు ఆనంద్, ఆవుల సాగర్, మధు, పవన్ కళ్యాణ్, ప్రణయ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు మద్దతుగా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు

**మందమర్రి టౌన్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభ్యున్నతి సాధించేందుకు మేము సైతం సమిధలమంటూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ ను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని మందమర్రి భవన నిర్మాణ కార్మిక సంఘం, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ సంఘం కార్మికులు మద్దతుగా నిలిచారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మద్దతు తెలిపిన సంఘం సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మందమర్రి, రామకృష్ణాపూర్ అభివృద్ధి కావాలనే ఉద్దేశంతో కేకే 6, శ్రావణ్ పల్లి బొగ్గు బాయిలు సింగరేణికి ఇవ్వాలని దీక్ష చేశానని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేకి చంద్రబాబు ఎజెంట్ రేవంత్ రెడ్డి అని, చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని, వివేక్ ను గెలిపిస్తే గనులను ప్రైవేట్ పరం చేస్తారని కార్మికులు ఆలోచించాలని అన్నారు. సుమన్ వేల కోట్లు సంపాదించాడని చెబుతున్న వివేక్, అల సంపాదిస్తే విశాఖ ఇండస్ట్రీస్ లాగ సుమన్ ఇండస్ట్రీస్ పెట్టి ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే వాడినని అన్నారు. ప్రజలకు అనుగుణంగా పనిచేసే బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జే రవీందర్, మేడిపల్లి సంపత్, భత్తుల శ్రీనివాస్, బండారి సూరిబాబు, రెడ్డి, అందుగుల శ్రీనివాస్, మద్ది శంకర్, దాసరి రాములు, బడికెల సంపత్, ఎలక్ట్రీషియన్ సంగం అధ్యక్షుడు అజీజూర్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి పి.మల్లేష్, కోశాధికారి ఎం వేణుగోపాల్, భవన నిర్మాణ సంగం కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నిర్మల్ (నవంబర్ 19)సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని సాకేర గ్రామంలో శ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 108 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోడలు అల్లోల దివ్యా రెడ్డి హాజరయ్యారు. స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఆమేడ కిషన్,ఆలయ అధ్యక్షులు ముత్యం, తదితరులు ఉన్నారు.



## జిల్లా సాధారణ పరిశీలకులు గణేష్ బాపురావ్ పాటిల్ స్థానంలో నితిన్ కే పాటిల్

### -మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాదు,నవంబర్19,సూర్య మేజర్ న్యూస్**

సెలవుపై వెళుతున్న జిల్లా సాధారణ పరిశీలకులు గణేష్ బాపురావ్ పాటిల్ స్థానంలో నితిన్ కే పాటిల్ ను ఎన్నికల కమిషన్ నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పెన్ గంగా గెస్ట్ హౌస్ లో నూతన సాధారణ పరిశీలకులను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్.

